## హిందూ ముస్లింలు సహోదరులాంటివారు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**డోన్ మార్చి 21 ప్రభాతవార్త :** హిందూ ముస్లిం లు అన్నదమ్ముల లాంటివారని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈదుగా మసీద్ దగ్గరికి వెళ్లి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు హిందూ ముస్లింలు ఐక్యమత్యంతో ఉండడమే సిద్ధాంతమని పేర్కొన్నారు హిందూ ముస్లిం కలిసి మెలిసి పరస్పర గౌరవంతో జీవించడాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలియజేశారు లౌకిక వాదానికి మరియు ఐక్యతకు నిదర్శనంగా హిందూ ముస్లింల కలయికని



పేర్కొన్నారు అదేవిధంగా డోన్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ముస్లిం సోదరులు సమస్యలు ఏవైనా ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ శేషు పని గౌడు పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ వలసల రామకృష్ణ భూమా నాగన్న గుండాల జయరాముడు దేవర బండ వెంకట నారాయణ గౌడ్ చంద్రపల్లి లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాంతం గల.. పార్టీ మాది..!

- : భూస్థాపితం అయ్యే పార్టీ వైసీపీ ది
- : వైసిపి వారు తొడగొట్టినా.. చిటికే వేసినా.. మేము భయపడం
- : ఇచ్చిన మాటకు కట్టుబడేది కూటమి ప్రభుత్వం
- : జాబ్ క్యాలెండర్ను విడుదల చేయడం సంతోషకరం
- : ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్ మార్చి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాట చెప్పి మాట నిలుపుకునే ప్రభుత్వమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ రంజాన్ పండుగను పురస్కరించుకొని నిరుద్యోగులకు దాదాపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదివేల 60 జాబు క్యాలెండర్ను విడుదల చేయడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు పదివేల అరవై లో వివిధ శాఖలకు సంబంధించిన జాబులను కానిస్టేబుల్ 1970 ఎస్సై 418 గ్రూప్ వన్ 91 అసోసియేట్ 1500 జైలు వార్డెన్ 171 ఫోరెన్సిక్ ల్యాబ్ 64 డ్రైవర్ ఆపరేటర్ 147 సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ 93 గిరిజన సంక్షేమ హాస్టల్



వార్డెన్ 48 బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ 100 ఫారెస్ట్ బీట్ అధికారి 35 ఫారెస్ట్ సెక్షన్ అధికారి 41 టెక్నికల్ అసిస్టెంట్ 20 సహాయ పర్యావరణ..

● వివరాలు 2లో

## పెరుగుతున్న.. ఎండలు..!

- ● 40 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు
- ● అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- ● చలవ పందిళ్ల ఏర్పాటులో ప్రభుత్వాలు





**ఎండాకాలం ప్రారంభం నుంచే ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతూ వస్తున్నాయి. మార్చి నెల మొదటి నుంచి ఎండవేడిమి పెరిగింది. 37 దాటి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఇప్పటికే ఎండ తీవ్రత నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయి. అదే క్రమంలో ప్రజలు కూడా ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపించడం మొదలుపెట్టాడు. మార్చి నెల మూడో వారంలో 30 దాటి నలభై డిగ్రీలకు దగ్గరవుతున్నాడు. మధ్యాహ్నం 12 గంటల నుంచి వేడి గాలులు కూడా ప్రారంభమవుతున్నాయి. సముద్ర మట్టానికి సుమారు 0.9 కి.మీ ఎత్తులో గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుండి కోస్తా ఆంధ్ర వరకు విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని వాతావరణంలో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగనున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ మన్నార్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి కోస్తా తమిళనాడు మరియు రాయలసీమ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు ఒక ద్రోణి విస్తరించి ఉంది. నిన్న గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ నుండి రాయలసీమ వరకు ఉన్న ద్రోణి ఈరోజు బలహీనపడింది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా కింది స్థాయిలోని గాలులు ప్రధానంగా పొడి వాతావరణాన్ని మోసుకొస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వేసవి ప్రభావం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం వేళల్లో ఎండలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 34 డిగ్రీల సెల్సియస్‌కు చేరువవుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని వాతావరణ అధికారులు...

● వివరాలు 2లో

## రాష్ట్రంలోయువతకు కానుకగా.. ఉద్యోగాల పండుగ..!

- : ప్రతి ఉగాది జాబ్ క్యాలెండర్ తో యువతకు ఉద్యోగ అవకాశాలు.
- : యువగళం హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్..
- : ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి ..
- : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా



**ఆత్మకూరు మార్చి 20 ప్రభాతవార్త :** తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జాబ్ క్యాలెండర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం విడుదల చేసి యువతకు పండుగ కనుక అందించిందని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆత్మకూరులో మీడియాతో మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఉగాది, రంజాన్ కానుకగా ఉద్యోగాల పండుగ వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం నిర్దేశిత సమయంలో పరీక్షలు నిర్వహించి పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. 10,060 ఉద్యోగాల భర్తీకి పైగా నోటిఫికేషన్ కు ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే సిలబస్ కూడా ప్రభుత్వం ముందుగానే ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఏటా ఉగాదికి ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటన ఉంటుందని నిరుద్యోగ యువతకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హామీ ఇచ్చారు. నాడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్..

● వివరాలు 2లో



## సంగమేశ్వరుని.. దర్శనం..!

### - సంగమేశ్వరంలో భక్తుల తాకిడి



**కొత్తపల్లి, మార్చి 21, ప్రభాతవార్తః** మండలంలోని సప్తనదుల సంగమేశ్వరాలయం భక్తుల దర్శనానికి అందుబాటులోకి వచ్చింది. శ్రీశైల జలాశయంలో నీటి మట్టం తగ్గడంతో ఈక్షేత్రం క్రమంగా జలాధివాసం వీడింది. సంగమేశ్వర గర్భాలయం పూర్తిగా బయటపడింది కానీ గర్భాలయంలో నిల్వ ఉన్న నీటిలో వేపదార శివలింగం మునిగింది. గత ఏడాది జూన్ 27న సంగమేశ్వర గర్భాలయం జలాధివాసం అయింది. శ్రీశైల వెనక జలాలు తగ్గుముఖం పట్టడంతో క్రమంగా ఆలయం బయటపడుతూ శనివారానికి పూర్తిగా బయటపడింది. ఈఏడాది వరద ప్రవాహం ఎక్కువ ఉండడంతో ఆలయం బయటపడేందుకు దాదాపు 8నెలలకు పైగా సమయం పట్టింది. ప్రతి సంవత్సరం వరద ప్రవాహాన్ని బట్టి 8 నెలల లోపే ఆలయం బయటపడేది. గత ఏడాది ముందస్తు వర్షాల కారణంగా జూన్ మాసంలోనే సంగమేశ్వర ఆలయం కృష్ణమ్మ ఒడిలోకి చేరిది. వరద ఆలస్యంగా తగ్గడంతో ఆలయం బయటపడటానికి సమయం పట్టింది. ఎక్కువ రోజులు నీటిలో ఉండడంతో ఆలయంలో దాదాపుగా రెండు అడుగుల మేర మురుగునీరు నిల్వ ఉండి ఒడ్డుమట్టి పేరుకుపోయింది. దీంతో చెత్తా చేదారం భారీగా చేరింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి సంగమేశ్వర గర్భాలయాన్ని దర్శించుకునేందుకు భారీగా తరలివస్తున్నారు. పేరుకుపోయిన బురదతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

**వేపదార శివలింగ దర్శనంః** ఆలయంలో నిల్వ ఉన్న నీటిని బయటకు తోడి



పేరుకుపోయిన బురద చెత్తను తొలగించి ఆదివారం సాయంత్రానికి వేపదార శివలింగ దర్శన భాగ్యం లభించేలా చర్యలు తీసుకుంటామని ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. ఆలయం వద్దకు సులభంగా వాహనాలు వచ్చేందుకు దారి బాగుచేయిస్తామని ఆయన తెలిపారు.



## కొక్కర చేడు గ్రామంలో.. మూడు గడ్డి వాములు దగ్ధం.



**: రూ 3 లక్షలు నష్టం.**

**హాలహర్వి మార్చి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొక్కర చేడు గ్రామంలో శనివారం మధ్యాహ్నం మూడు గడ్డి వాములు కాలిపోయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొక్కర చేడు గ్రామంలో గ్రామానికి చెందిన యువరాజు , అప్పయ్య, అనుమంతు, శేఖర్ అనే రైతులు పశువుల మేత కోసం గడ్డి వాములు ఊరి చివర లో వేసుకున్నారు. ఆకాస్మీకంగా మధ్యాహ్నం గడ్డి వాములపై మంటలు చెలరేగాయి. ఆక్కడ ఉన్న వారు గడ్డి వాము లకు మంటలు వ్యాప్తి చెందాయని కేకలు వేశారు. స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. అయిన మంటలు అదుపు కాలేదు. ఆలూరు ఫైరింజన్ సిబ్బందికి ఫోన్ చేశారు. ఫైరింజన్ వచ్చే సరికి గడ్డి వాములు కాలిపోయ్యాయి. దీంతో బాధిత రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. భాదిత రైతులను ఆదుకోవాలని వైఎస్ ఎంపీపీ నాగేష్, సర్పంచు మన్మథ రెడ్డి గ్రామస్తులు కోరారు.



## చిన్నారులు చదువుతో పాటు.. ఉషా మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో రాణించాలి



### - రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, మార్చి 21, ప్రభాతవార్తః** చిన్నారులు చదువుతో పాటు ఉషా మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో రాణించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఉషా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి కిడ్స్ వరల్డ్ రోశయ్య కమ్యూనిటి హాల్‌లో 8వ జిల్లాస్థాయి ఉషా పోటీలను నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయి ఉషా క్రీడల వాల్‌పోస్టర్‌లను అవిష్కరించారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ చిన్నారులు ఉషా క్రీడల్లో ప్రతిభ కనబరిచి మంచి పేరుతీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈపోటీలను టీజీవి టీజీబి ఉషా సో ఎర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మాస్టర్లు అమితేశ్వర్, చిరంజీవులు, చిన్న శ్రీనివాసులు, నాగేంద్ర, శ్రీనివాస్, కె శాంతిలు పాల్గొన్నారు.

## ఎల్లవేళల ఆకుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**గోనెగండ్ల, మార్చి, 21, ప్రభాతవార్త :** టీడీపీ కుటుంబాలకు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు అన్నారు. శనివారం గాజులదిన్నె గ్రామంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తండ్రి బజారి అనారోగ్యంతో మృతి చెందిన విషయంను తెలుసుకున్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గాజులదిన్నె కు చేరుకొని బజారి మృత దేహంకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు



శాంతి కలగాలని ప్రార్థించారు. మృతి గల కారణాలను తయుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణ కుటుంబానికి అండగా టీడీపీ ఉంటుందని ఎంపీ అన్నారు. అలాగే రాష్ట్ర కురువ కార్పోరేటర్ ఛైర్మన్ దేవేంద్రప్ప. జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, జిల్లా టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి మద్దిలేటి, గోనెగండ్ల మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, మాజీ ఎంపీపీ హనుమంతు, బజారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈకార్యమంలో పలు గ్రామాల టీడీపీ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దేవాలయ.. పునరుద్ధరణకు విరాళం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**ప్యాపిలి మార్చి 21 ప్రభాతవార్త:** ప్యాపిలి మండలంలోని బురుగుల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునరుద్ధరణ కోసం డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి శనివారం డోన్ లోని క్యాంపు కార్యాలయంలో ఆలయ ధర్మకర్తలకు లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. అదేవిధంగా పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్ లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.



# మానవత్వంలో.. ఆ అధికారి అందరికీ ఆదర్శం..!

**: పవిత్రమైన రంజాన్ పర్వదినం పండుగ సందర్భంగా మానవత్వం : ముస్లిం మైనార్టీ సోదరులకువేల మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ.. : నందికొట్కూరు, ఆత్మకూరు, ప్రాంతాలలో గూడ్స్ లైట్ గూడ్స్ వాహనా దారుల సహకారంతో సేవాభావం : ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డి ఆ అల్లా దీవెనలు ఆ సేవాకులకు ఉండాలంటూ మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు..**



**ఆత్మకూరు, మార్చి 21, ప్రభాతవార్త :** శ్రమజీవుల కష్టాలను తెలుసుకొని అధికారంలో ఉంటూ ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలనే ఆలోచనతో సోదరా భావం కలిగిన మానవత్వ దృపథంతో ఉపవాస ప్రార్థనలు పూర్తిచేసుకుని రంజాన్ పండుగ పర్వదినం వేడుకల సందర్భంగా శనివారం ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు, ఆత్మకూరు ప్రాంతాలలో వేల మందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ముందుగా ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ సమీపంలో కుబ్రస్తాన్ కు ఎదురుగా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు ముస్లిం మైనార్టీ సోదరులు తమ ప్రార్థనలు ముగించుకొని తిరుగు వెళ్లే క్రమంలో ప్రతి మైనార్టీ సోదరునికి మజ్జిగ ప్యాకెట్ అదేవిధంగా గూడ్స్ లైట్ గూడ్స్ వాహనా దారుల సహకారంతో నందికొట్కూరు పట్టణంలో ఈద్గా దగ్గర మైనార్టీ సోదరులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సేవ భావంతో రంజాన్ పర్వదినం పురస్కరించుకున్న సందర్భంగా పలువురు మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు ముఖ్యంగా ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డి అందరితో ప్రేమ అభిమానం పంచుతూ తన విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా తను చేసే ప్రతి పనిలో మంచితనం మానవత్వం చాటుకుంటూ ఆకలితో ఉన్న పేదవాడికి సహకారం అందిస్తూ ఇది నిర్వహణలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాల జాగ్రత్తలు పాటించాలంటూ నియమ నిబంధనలు అమలు చేస్తూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పాదయాత్రికలకు వాహనాదారులకు ఘాటు రోడ్ లో వాహనాల నెమ్మదిగా వెళ్లాలంటూ సలహాలు సూచనలు చేస్తూ ఉగాది పర్వదినం సందర్భంగా మహారాష్ట్ర కర్ణాటక శ్రీశైలం వెళ్లే భక్తులకు అరటి పండ్లు బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేసి వాహనాదారులకు తమదైన శైలిలో పలు సూచనలు అందించారు ఎప్పటికప్పుడు వాహనాల రికార్డులు తనిఖీలు చేస్తూ ప్రతి వాహనా దారుడికి లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్, తోపాటు ఇతర వాహన రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని వాహనాదారులకు తెలుపుతూ కష్టపడి పనిచేసే ప్రతి శ్రమజీవికి డ్రైవర్లకు కార్మికులకు వాహనదారులకు ఆ అధికారి మనందరికి ఆదర్శం అంటూ మైనార్టీ సోదరులు తమ అభిమానాన్ని చాటుకున్నారు ఎన్నడూ లేని విధంగా సరికొత్త ఆలోచనలతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి మైనార్టీ సోదరునికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ.సత్యనారాయణ రెడ్డి కి నందికొట్కూరు ఆత్మకూరు ప్రాంత మైనార్టీ సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# రాష్ట్రంలోయువతకు కానుకగా.. ఉద్యోగాల పండుగ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రకటిస్తామని హామీ ఇచ్చారని.. ఆ సమయంలో ఇచ్చి హామీని కూటమి ప్రభుత్వం ఉగాది పండగ వేళ.. నెరవేర్చుకుందన్నారు. రాబోయే 20ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామికాభివృద్ధి ద్వారా యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్య, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులు పెంపుతో యు వతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. మీడియా సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన కీర్తన నకు గోల్డ్ మెడల్, రెండవ స్థానంలో వచ్చి సిల్వర్ మెడల్ సాధించిన మోలాబి లను అభినందించి వారికి మెడల్స్ బహుకరించారు. రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా.ముస్లిం సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ లో రంజాన్ పర్వదినం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు రంజాన్ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా కు ముస్లిం సోదరులు ముస్లిం సంప్రదాయ బద్దంగా ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు సమన్వయకర్త. వై. యుగంధర్ రెడ్డి టిడిపి సీనియర్ మండల నాయకులు శివ ప్రసాద్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష మండల అధ్యక్షుడు ఆర్. రవీంద్రబాబు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పటాన్ నాగూర్ ఖాన్ టిడిపి సీనియర్ నాయకులు కొప్పారపు రవి ప్రసాద్, మైనార్టీ నాయకులు మోటార్ షఫీ ఉల్లా. నూర్ బేగ్, అమ్రుల్ల. పసిఫిల్ మున్నా మైనార్టీ నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ వేళ ముస్లింలకు శుభాకాంక్షలు..

**– వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు**



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 21, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కే ఆర్ మురహరి రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ,గ్రామీణ ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెల ఆధ్యాత్మికత, సహనం, దానం వంటి మహత్తరమైన విలువలను మనిషిలో పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు పాటించే ఉపవాసాలు, ప్రార్థనలు మనుషులలో నియంత్రణ, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంచు తాయని అన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత,నెలకొల్పడంలో రంజాన్ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా పేదల పట్ల దయ, సహాయం చేయాలనే తత్వాన్ని రంజాన్ నెల మనకు నేర్పుతుందని, ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి తగ్గట్టు దానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పవిత్ర కాలంలో ద్వేషాలు, విభేదాలు పక్కనపెట్టి అందరూ కలిసి సోదర భావంతో జీవించాలని సూచించారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని, రాష్ట్ర ప్రజలందరికీ ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**కొత్తపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలో అయా గ్రామాల్లో ముస్తాబైన ఈద్గాలు, మసీదులు ప్రత్యేక ప్రదేశాలకు నూతన వస్త్రాలు ధరించి ఉదయమే చేరుకున్న ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ పండుగ మానవత్వానికి సోదరభావానికి ప్రతీక అని మతపెద్దలు ప్రసంగించారు. ఈద్గా మసీదులలో సామూహిక ప్రార్థనలు చేసి ఉపవాసం విరమించుకున్నారు. ప్రార్థనలు ముగిసిన అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా పేదలకు దానధర్మాలు చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ఆదర్శపాఠశాలలో విద్య

**– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు**



**రుద్రవరం, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో ఉన్న ఆదర్శపాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కార్పొరేట్‌కు ధీటుగా విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026–27 విద్యాసంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అర్హత గల అసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మా పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన అధునిక సౌకర్యాలు, డిజిటల్ క్లాసులు, ల్యాబ్ సదుపాయాలు, పోటీల పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈప్రవేశాలకు అన్‌లైన్ ధరఖాస్తులు ఏప్రిల్ 30 వరకు సమర్పించవచ్చన్నారు. ధరఖాస్తు ప్రక్రియ అర్హత ప్రమాణాలు ఇతర వివరాల కోసం సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో సందర్శించవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రుద్రవరంలో ఉన్న ఆదర్శపాఠశాలలో త్వరలో అప్లయి చేసుకొని ప్రవేశపరీక్ష రాసి అడ్మిషన్ పొందాలని ఆయన కోరారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి అన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



**రుద్రవరం, మార్చి 21, ప్రభాతవార్త:** శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు రూ.4,00,116లు విరాళంగా అందజేశారు. శనివారం మండల కేంద్రం రుద్రవరం, అప్పనపల్లె గ్రామ ప్రధాన రహదారి సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థాన కళ్యాణమండప నిర్మాణంలో భాగంగా ఒకరూంకు గాను కర్నూలు గ్రామ వాస్తవ్యులు సింగతల మోహన్‌రెడ్డి, శారదమ్మ దంపతులు రూ.4,00,116లు విరాళంగా వాగ్దానం చేసి అడ్వాన్స్‌గా లక్షరూపాయలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకులు శెట్టి, కోశాధికారి ఈడిగె నరసింహులు, ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ తదితరులు ఉన్నారు.

## బెలుం, శింగవరంలో ట్రాక్టర్ రివర్స్ పందెములు

**కొలిమిగుండ్ల, మార్చి 21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్లమండల పరిధిలోని బెలుం, శింగవరం గ్రామంలో ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ పందెములు ఏర్పాటు చేశారు. ఈపందెముల్లో మండ్లపల్లె గ్రామానికి చెందిన వడ్డె పెద్ద శేఖర్ రూ.3 వేలు మొదటి బహుమతి సాధించారు, మీర్జాపురం గ్రామానికి చెందిన నరసింహ్ రెండవ బహుమతి రూ.2 వేలు గెలుచుకున్నారు. కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన రవి మూడవ బహుమతిగా రూ.1500లు గెలుచుకున్నారు. ఈకార్యక్రమంలో దొన్నపాటి శంకర్‌రెడ్డి, పఠాన్ మా బాష, పెద్ద పఠాన్ మహమ్మద్, చిన్న మౌలాలి, ఉశేన్‌సా తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



## గోనెగండ్లలో ఘనంగా రంజాన్ వేడుకలు



**గోనెగండ్ల, మార్చి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ముప్పై రోజులు దేవనామాన్ని సమ్మరిస్తు ఉపవాస దీక్ష చేసే రంజాన్ మాసం ఎంతో గొప్పదని ప్రేమకు, త్యాగానికి, భక్తికి మానవత్యానికి, దానగుణాన్ని చేటేదే రంజాన్ ముఖ్యం ఉద్దేశం అని ముస్లీం మత పెద్దలు తెలిపారు. ఉదయం గోనెగండ్లతో పాటు మండలంలోని పలు గ్రామంలోని ముస్లీం పెద్దలు యువకులు మసీదుల నుంచి ర్యాలీగా ఈద్గ దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనుల చేశారు. బీదలకు ముసలి వారికి దానం చేశారు. అనంతరం ముస్లీంలు ఒకరికోకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ముజావర్ల, ముస్లీం మత పెద్దలు కత్తీఫ్‌సా జలీల్, రంజాన్, మాజీ సర్పంచ్ రహంతుల్లా, డాక్టర్ ఉస్మాన్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మనూ స్ర్, ఎంపీపీ నసురుద్దీన్, కారుమంచి షేక్ హమ్మద్, ఏపీయూడబ్ల్యుజే తాలుకా ఉపాధ్యాక్షుడు కట్టుబడి ఖలీల్, మండల అధ్యక్షుడు అక్బ్‌ర్‌వలి, ఎంజీ9 టీఎం ఎండీ గౌస్ పాల్గొన్నారు. ఈద్ సందర్భంగా ఎంలాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**ఆళ్లగడ్డ, మార్చి 21, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రంజాన్ పండుగ సందర్భంగా ఆళ్లగడ్డ ఈద్గా దగ్గర ముస్లీం సోదరులకు మజ్జిగ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ నెలరోజులుగా ఉపవాస దీక్షలు పాటిస్తు ఎంతో నియమ నిబంధనలతో ముస్లీం సోదరులు ఉన్నారన్నారు. పేదల పట్ల బాధ్యతగా సమానత్వం, సోదరభావం ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్నవారికి సేదతీర్చేందుకు చల్లని పానీయం పంపిణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విఘ్నేష్, మహేష్, అమీర్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ 2026 ఫలితాల్లో 166వ ర్యాంకు సాధించిన దేరెడ్డి చంద్రప్రకాష్‌రెడ్డి



**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గేట్ 2026 ఫలితాల్లో నంద్యాల జిల్లా పాణ్యం మండల బలపనూరు గ్రామానికి చెందిన దేరెడ్డి మురళీధర్‌రెడ్డి కుమారుడు చం ద్రప్రకాష్‌రెడ్డి అఖిల భారత ర్యాంకు 166తో 857 స్కోర్ సాధించారు. వందమార్కులకు గాను 73.35 శాతం కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి సిఎస్ నందు ఘన విజయం సాధించారు. ఈర్యాంకుతో టాప్ ఐఐటిలు బాంబే, కాన్పూర్, ఖరగ్పూర్ మరియు ఐఐఎస్సీలో ఎంటెక్, ఎంఎస్, ఎంటెక్‌ల్లో సీటు పొందే అవకాశాలున్నాయి. ఈసందర్భంగా దేరెడ్డి చంద్రప్రకాష్‌రెడ్డి మంచి ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు ఆయనను అభినందించారు.

## ఘనంగా ముగిసన రంజాన్ వేడుకలు



**కోవెలకుంట్ల, మార్చి 21, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని రంజాన్ వేడుకలు ఘనంగా ముగివాయి. 30 రోజుల పాటు ముస్లీం సోదరులు ఉపవాస దీక్షన అనంతరము శనివారము రంజాన్ వేడుకుల జరుపుకున్నారు. స్థానిక ముదిగేడు రస్తాలో ఉన్న ఈదుగా వద్ద మతగురువు ఇచ్చిన సందేషములో ముస్లీంసోదరులు అందురు పాల్గొన్నారు. అనంతరము ఒకరి నొకరు ఈద్‌ముబారక్ అంటు అలింగనము చేసుకున్నారు

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**రు ద్రవరం, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా రుద్రవరంలోని ఈద్గాలో ముస్లీం సోదరులు పవిత్ర ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముస్లీంల మత గురువు పలు సందేశాలను వారికి వివరించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీశైల మల్లన్న సేవలో అటవీశాఖ పిసిసిఎఫ్

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 21, ప్రభాతవార్త :**



శ్రీశైల మల్లన్న దర్శనార్థమై శనివారంనాడు అటవీశాఖ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద శ్రీశైలదేవస్థానం అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చెనుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.

## పెరుగుతున్న.. ఎండలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** హెచ్చరిస్తున్నారు. ఏపీ వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, ఎక్కువ ప్రాంతాల్లో పొడి వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయి. ఒకటి లేదా రెండు ప్రాంతాల్లో మాత్రమే స్వల్ప పొగమంచు కనిపించే అవకాశం ఉందని తెలిపింది. వర్షపాతం సూచనలు లేకపోవడంతో భానుడి ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, ఉత్తర ఒడిశా నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ద్రోణి కొనసాగుతోంది. అలాగే వాయువ్య తమిళనాడు నుంచి మరాఠ్వాడ వరకు వ్యాపించిన గాలి అంతరాయం ప్రస్తుతం మన్నార్ గల్ఫ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనంగా మారి, తమిళనాడు మరియు అంతర కర్ణాటక మీదుగా మరాఠ్వాడ వరకు విస్తరించినట్లు పేర్కొంది అధిక ఎండల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు కప్పు ధరించడం, తరచూ నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం మంచిదని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు. ఇక ప్రభుత్వం సైతం ఎండ వేడి నుంచి ప్రజలను రక్షించే కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా అవసరమైన చోట చలవ పందిళ్లు వేయడం, మంచినీటి ఏర్పాటు చేయడంతో పాటు వైద్య శాఖ ద్వారా ఓఆర్ఎస్ పొడర్లు పంపిణీ చేస్తున్నారు. అంతేగాక సమ్మర్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. తాజాగా టీబీ డ్యాం నుంచి నీటి సరఫరా అవుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలకు నీటిని స్టోరేజ్ చేసే పనిలో ఉన్నారు. మొత్తానికి ప్రభుత్వం ఈ ఎండల నుంచి ప్రజలను కాపాడే పనిలో బిజీగా ఉంది. మొత్తంగా చూస్తే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేసవి వేడి మరింత పెరిగే సంకేతాలను ఇస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండడం అవసరం.

## సిద్ధాంతం గల.. పార్టీ మాది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంజనీర్ 40 ప్లానింగ్ సహాయ డైరెక్టర్ 17 సహాయ స్టాటిస్టికల్ అధికారి 251 ఉద్యాన అధికారులు 25 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ 80 ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి 95 ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ 12 సూపర్వైజర్ గ్రేడ్ వన్ సహాయ అధికారులు 49 తో పాటు వివిధ శాఖలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయడం అమోఘమనారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చడమే కాకుండా మాటకు కట్టుబడి ఉంటా మన్నారు అర్హులైన వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలము పట్టణంలో రెండున్నర సెంటు స్థలాల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు అయితే డోన్ నియోజకవర్గానికి ముఖ్యంగా మైనింగ్ కళాశాల ఆర్ట్ కల్చర్ హబ్ వాటిని అన్నిటిపై ప్రత్యేక దృష్టి సారించామని అదేవిధంగా డోన్ నియోజకవర్గానికి మరో రెండు నెలల్లో ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య రాకుండా చూస్తామని తెలిపారు వైసిపి వారు రెచ్చగొడితే మాత్రం నేను జవాబుదారును కాదని పేర్కొన్నారు వైసిపి నాయకులు వ్యక్తిగతంగా మాటలు మాట్లాడితే మాత్రం ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు మీరు తొడగొట్టిన చీటికి వేసిన మేము ఎప్పటికీ భయపడమని హెచ్చరించారు వైసిపి ప్రభుత్వం కూలిపోయే ప్రభుత్వం అన్నారు వ్యక్తిగతంగా మాట్లాడితే మాత్రం రియాక్షన్ వేరే ఉంటుందని సూచించారు వైసిపి పార్టీ విలువలు లేని పార్టీ అని పేర్కొన్నారు డోన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా వైసీపీ నాయకులు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయడమే కాకుండా వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని మేము మాట్లాడితే మాత్రం తట్టు కోలేరన్నారు అదేవిధంగా డోన్ పాత ఆస్పత్రి నందు రైతు బజార్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా రైల్ గేట్లు ఉన్నందువల్ల చాకరేవు మిట్టకాడ నుండి మాలిక్ బాబా గుడి మీద పాత పేట కు వెళ్లడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా డోర్ నియోజకవర్గం లోని చెరువుల అన్నింటికీ నీరు నింపి గ్రామీణ ప్రజా సమస్యలను నెరవేరుస్తామని తెలిపారు అదేవిధంగా గతంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి నందు రైతు బజారు అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రి నందు కూడా అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక ప్రార్థనలు

**–ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువ నాయకులు కోట్ల రాఘవేంద్రారెడ్డి**



**బేతంచెర్ల, మార్చి 21, ప్రభాతవార్త:** ఇస్లాం అచరించే ముస్లీం సోదరులకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకొని చేపట్టిన కఠోర ఉపవాస దీక్షలు విరమణ సందర్భంగా శనివారం అయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. దాదాపు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లీం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. పట్టణంలోని కొలుములపల్లి రహదారిలో గల ఈద్గా వద్ద వద్ద మండల ఖాజీ నూర్ అహమ్మద్ రంజాన్ మాస పవిత్ర గురించి ముస్లీం సోదరులకు వివరించారు. అలాగే టీడీపీ యువనాయకుడు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తనయుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి ఈద్గా వద్దకు చేరుకొని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అధికారులు, ఇతర రాజకీయ నాయకులు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మున్సిపల్ జామీ కౌన్సులర్‌ను పరామర్శించి మాజీ మంత్రి శిల్పా



**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల మాజీ కౌన్సులర్‌దేశం సుదాకరరెడ్డిమాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి శనివారము పరామర్శించారు. గత 10రోజుల క్రిందట దేశం సుదాకరరెడ్డి తన స్వగ్రామమైన రూపనగుడికి వెళ్లి వస్తుండగా తననడిపే బైకుకు గేదెలు అడ్డురావడముతో ప్రమాదము జరిగింది. దీనితోఅయన మూడు వారాలు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈవిషయం తెలుసుకున్న ఉమ్మడిరాష్ట్రంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా పని చేసిన, శిల్పామోహన్‌రెడ్డి శనివారము దేశం ఇంటిక వెల్లి పరామర్శించారు. ఈయన వెంట పలువురు మాజీ కౌన్సులర్లు ఉన్నారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



**ప్యాపిలి, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలో ముస్లిం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుంచి ముస్లిం సోదరులు సామూహికంగా తక్బీర్ పఠిస్తూ ఈద్గా చేరుకున్నారు. ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ ఈద్ ప్రాముఖ్యతను వివరించారు. నెల రోజుల ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధ స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉద్దేశ్యమని తెలిపారు. ఉన్నంతలో కొద్దిగా పేదలకు దానధర్మాలు చేయాలన్నారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండల పరిధిలోని రాచర్ల, జలదుర్గం, చిన్నపొదిళ్ల, పోతుదొడ్డి, కొమ్మెమర్రి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి గ్రామాలలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించిన కూటమి ప్రభుత్వం

: 10 వేల పోస్టులతో ఏడాది పొడవున షెడ్యూలతో మాయాజాలం

**కర్నూలు, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మరొకసారి మోసగించిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విమర్శించారు శనివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ప్రతి మీటింగ్ లో రాష్ట్రంలో దాదాపు 2 లక్షల 30 వేల పోస్టులు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నాయని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి వాటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కుటుంబం ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కసరత్తు పేరుతో కాలయాపన చేస్తూ దాదాపు రెండు సంవత్సరాల తర్వాత కేవలం 10060 పోస్ట్ లకి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి వీటిని కూడా ఏడాది పొడవునా నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు ఈ లెక్కన 2 లక్షల 30 వేల పోస్ట్ లకి నోటిఫికేషన్ గాలికి వదిలేసినట్టేనా అని? ఆయన ప్రశ్నించారు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి దాన్ని మార్చి నెలకు మార్చి ఇప్పుడు జాబ్ క్యాలెండర్ లో 3004 పోస్టులు సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ ఇస్తామని చెప్పడం డీఎస్సీ అభ్యర్థులను మోసగించడమే అన్నారు , ప్రభుత్వ శాఖల కాళీ పోస్టులే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం అంకెల గారడితో మాయమాటలతో నిరుద్యోగులను మోసగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జాబ్ క్యాలెండర్ పైన ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా జనవరి 30న చలో విజయవాడకు కార్యక్రమం నిర్వహిస్తే ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని పత్రికల ద్వారా తెలియజేయడంతో ఎంతో ఆశతో వేలాది పోస్టులతో జాబ్ క్యాలెండర్ వస్తుందని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను కేవలం10060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి మరొక్కసారి నిరుద్యోగులను దగా చేశారని, కనీసం 50 వేల పోస్టులతో అయినా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు నిరుద్యోగులను మాయ మాటలతో దగా చేస్తున్న కూటమి ప్రభుత్వ మెడలు వంచి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మొత్తం పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రస్తుతం కనీసం 50 వేల పోస్టులతో అయినా జాబ్ క్యాలెండర్ సాధించుకోవడానికి మార్చి 25వ తేదీన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, శివ, జస్వంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# కాటసాని ఓబుల్ రెడ్డి



**బనగానపల్లె, మార్చి 21 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వారితో కలిసి రంజాన్ పర్వదినం ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధి, ఉపవాస దీక్షలు, దానం, సహనం, భక్తి భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాసం పాటించిన అనంతరం జరుపుకునే ఈద్‌ఉల్‌ఫితర్ పండుగ అందరికీ ఆనందం, ఐక్యత, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజంలో సోదరభావం పెంపొందిస్తూ ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు"రంజాన్ ముబారక్" అని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అబ్దుల్ ఖైర్, అత్తర్, జాయిద్ హుస్సేన్, అనిల్, జహీర్, తాయిర్, అమిద్, భాష అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు



**గడివేముల,మార్చి 21,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లీం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన గడివేములలో మంచాలకట్టకు వెళ్లే రహదారిలో నూతనంగా ముస్లీం సోదరులు ఏర్పాలు చేసుకున్న స్థలంలో రంజాన్ సందర్భంగా నమాజు చదువుకున్నారు. చిన్న పెద్దా అనే తేడా లేకుండా నూతన దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లీం మత పెద్దలు మౌలానా రంజాన్ విశిష్టత, అల్లా అనుగ్రహంపై ప్రత్యేక సందేశం ఇచ్చి ముస్లీంలచే రంజాన ప్రార్థనలు చేయించారు. రంజాన్ పర్వదినం ముస్లీంలకు అత్యంత ప్రీతికరమైందని వారు పేర్కొన్నారు. పరమత సహనం పాటించి అందరితో సోదరభావంగా మెలగాలని సూచించారు. ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలన్ని తొలగి శుభం చేకూరుతుందని తెలిపారు. ప్రార్థనల అనంతరం ఒకరినోకరు ఆలింగనం చేసుకొని పండుగ శుబాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబసభ్యుల సమాదుల వద్దకు వెళ్ళి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈకార్యక్రమంలో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పత్తికొండలో బిజెపి మండల ప్రశిక్షణ కార్యక్రమం



**పత్తికొండ,మార్చి 21,ప్రబాతవార్త:** పట్టణంలోని శారద వృద్ధాశ్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యతన శనివారం పార్టీ ఆద్వర్యంలో మండల ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరయిన బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి పార్టీ చరత్ర, సిద్దాంతాలు మరియు కార్యకర్తల భాధ్యతలపై సంక్షిప్తంగా వివరించారు. బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రాబోయే స్తానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనిప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్త ఉండేలా చూసి పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే విధంగా సిద్దం చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అంధిస్తున్న పథకాలను కూడా సమర్థవంతగా ప్రజల్లోకి తీసుకెళ్ళే భాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ పూనా మల్లికార్జున, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు సి.సి.రంగన్న, మండల ప్రాదాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, ఓబిసీ మోర్చా మండల లీగల్ సెల్ కన్వీనర్ తంబళ్ళ నాగేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకరయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతును ఆదుకోవాలి



**పత్తికొండ, మార్చి 21,ప్రబాతవార్త:** పట్టణంలోని ఆదోని రహాదారిలోని వెంకటసాయి నగర్‌లోని కౌలు రైతు పక్కీరప్ప కు చెందిన దాదాపు రూ.5 లక్షలు విలువ చేసే పశుగ్రాసం అగ్ని ప్రమాదానికి కాలి బూడిద అయిందని అతనిని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం సంఘటన జరిగిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించి కౌలు రైతును పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కౌలు రైతు పక్కీరప్ప 40 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగుచేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఉగాది పండుగ రోజున పశుగ్రాసం పూర్తి కాలిపోయిందని ప్రభుత్వం వెంటనే కౌలు రైతుకు రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, మండల కార్యదర్శి కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**క్రిష్ణగిరి, మార్చి 21, ప్రభాతవార్త :**

మండలంలోని 36గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.పండుగను పురస్కరి ంచుకొని ముస్లిము సోదరులు మసీదుల యందు ప్రార్థనలు నిరహించారు. సర్వమానవుల శాంతి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.ప్రార్థనలు ముగిసిన వెంటనే ఒకరికి ఒకరు ఆ లింగానాలు చేసుకున్నారు.పండుగ సందర్భంగా పేదలకు ధానధర్మాలు నిర్వహించారు.

# సనాతన ధర్మంతోనే మానవుల్లో సత్యప్రవర్తన



**క్రిష్ణగిరి, మార్చి 21, ప్రభాతవార్త :**

సనాతన ధర్యంతోనే మానవుల్లో సత్యప్రవర్తన సాద్యమని ధర్మాచరణము ద్వార పాపం నశిస్తుందని హిందుధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖనిర్వహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు.శనివారం మండల పరిదిలోని మన్నెకుంట గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే గత 5రోజులుగా అద్మాత్మిక కార్యక్రమాలు,గోవుపూజ,మరి యు కుంకుపూర్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.సుంకులమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగాజరిగాయి .ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు రామలింగడు, బోయవెంకటేశ్వర్లు, రాముడు, చిన్నహనుమంతు, వెంకటరాముడు, చంద్రన్న లక్ష్మిదేవి తదితరులు పాల్గోన్నారు.

# తల్లిదండ్రులను స్మరించుకోవడం వల్ల ప్రశాంతత కలుగుతుంది

: బి కే నరసింహులు

**డోన్, మార్చి 21, ప్రభాతవార్త :**



జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరించుకోవడం ప్రశాంతత కలుగుతుందని రిటైర్డ్ హెడ్ మాస్టర్ కుమ్మరి బికె నరసింహులు అన్నారు శనివారం తన తల్లిదండ్రులైన కుమ్మరి హనుమప్ప కుమ్మరి వెంకటమ్మల జ్ఞాపకార్థం వారిని స్మరించుకుని ప్రతి సంవత్సరం పేదవారికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు అందులో భాగంగానే డోన్ పట్టణంలోని మాలిక్ బాబా సంస్థాన్ ఆలయంలో హెడ్మాస్టర్ బి.కె. నరసింహులు, ఆయన సతీమణి కుమ్మరి వెంకటరమణమ్మ భక్తులకు అన్నదానం నిర్వహించారు. 2023 నుంచి మాలిక్ బాబా సంస్థాన్ ఆలయంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారు. కార్యక్రమంలో మాలిక్ బాబా సంస్థాన్ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రిటైర్డ్ టీచర్, సెక్రటరీ న్యాయవాది నరసింహులు, నరసింహులు, వెంకటరమణమ్మ దంపతుల కుమారులు వీరాంజనేయ ప్రసాద్, లక్ష్మీనారాయణ, రజనీకాంత్, బాలరాజు, కోడళ్ళు వరలక్ష్మి , శివలక్ష్మి, లక్ష్మి, పార్వతి, వారి కుమారులు , కుమార్తెలు, సాయిబాబా సేవకులు, పాల్గొన్నారు...

# మంత్రాలయంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**మంత్రాలయం,మార్చి 21,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో రంజాన్ వేడుకలు ముస్లిం మత పెద్దలు, జామీయ మసీదు యూత్ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఈదుల్ ఫిత్ర్ వేడుకలు శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జామీయ మసీదు నుండి ఈద్గ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం గురించి పేష్ ఇమాం ఖాజాబందేనవాజ్ వివరించారు. రంజాన్ అంటే శాంతి సహనం అని తెలిపారు. అందరూ అల్లా చూపించిన మార్గం లో నడవాలని సూచించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు గాజుల బాష, సాబ్ జాన్, ఖాజాహుశేన్ తాత, పింగాణి ఖాజా, బేల్దారు మాబాష, జామీయ మసీదు కమిటీ సభ్యులు సాబువలి, అక్బర్ వలి, అండే బాష మహమ్మద్ రఫీ, నూర్, రసుల్, ఖాజ రఫి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని రాంపురం, మాలపల్లి, మాధవరం, తుంగభద్ర, సుంకేశ్వరి, సింగరాజన్నహల్లి, రచ్చుమరి, చిలకలడోణ, బసాపురం, తదితర గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, మాధవరం ఎస్సై విజయ కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# బనగానపల్లెలో ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు



**బనగానపల్లె, మార్చి 21 ప్రభాతవార్త :** ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు బనగానపల్లెలో శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనంతో ఉపవాసాన్ని విరమించారు. శనివారం ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి పెద్దఎత్తున ఈద్గాలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం పేద, ధనిక తేడా లేకుండా పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కొత్త వస్త్రాలు ధరించి పరిమళ ద్రవ్యాలు వినియోగించడంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా మతపెద్దలు మతసామరస్యాన్ని కాపాడాలని, హిందూ-ముస్లిం సోదరులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని సందేశం ఇచ్చారు. ఇతర మతాలకు చెందిన ప్రజలు కూడా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను పురస్కరించుకుని ఈద్గా పరిసరాలు, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో గ్రామపంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సై కల్పన పర్యవేక్షణలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి21 ,ప్రభాతవార్త :**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు ఖ్యాతి కూచిపూడి కళాక్షేత్రం పశ్చిమగోదావరి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంభో మహాదేవ,ప్రణవకారం,భో...శంభో...,శివాష్టకం,తదితర గీతాలకు మేఘన,సౌమ్య,ప్రణిత,సహస్ర,శ్రీవల్లి,ప్రణవి తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సం ప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# వెల్దుర్తిలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**వెల్దుర్తి, మార్చి 21, ప్రభాతవార్త :** ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో 30 రోజులపాటు చేసిన కఠిన ఉపవాస దీక్షలు శుక్రవారం పూర్తికాగా నెలవంక చూశారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఈద్గాల్లో శనివారం రంజాన్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులను మొదలుకొని యువకులు వృద్ధుల దాకా అందరు గురువులను అనుసరించి ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ చదువుకున్నారు. జకాత్, ఫిత్రా, సదఖా ను పండుగకు ముందు నిరుపేదలకు అందజేశారు.నమాజ్ అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ నియమ నిష్ఠతో అల్లాహ్ ను వరమడిగితే తప్పక తీరుస్తాడన్నారు.ముస్లింలు మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన పాపభీతి కలిగి ఉండాలన్నారు. స్త్రీలను గౌరవించాలని, మద్యం జోలికి వెళ్లరాదన్నారు. వెల్దుర్తి పట్టణంలోని ఈద్గా మసీదులో, జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఈద్గాలో, మండలంలోని అన్ని గ్రామాల్లో గల ఈద్గాలలో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ రంజాన్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెల్దుర్తి సర్కిల్స్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై నరేష్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

# హోరా హోరిగా.. నాలుగు పళ్ళ విభాగం బండలాగుడు పోటీలు

**గడివేముల,మార్చి 21,ప్రభాతవార్త:** గడివేముల మూలపెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా శనివారం నాలుగు పళ్ల విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎంపిపి వంగాల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి, బి.రమణారెడ్డి, బి.షణ్ముఖరెడ్డి లు ప్రారంభించారు. విజేత వృషభాలకు మొదటి బహుమతి చెన్నూరు గుమ్మల్ల సాయికుమార్‌రెడ్డి ఎడ్ల జతకు రూ.50 వేలు దాత బిడుదూరి రమణారెడ్డి, బిడుదూరి షణ్ముఖరెడ్డి ల చేతుల మీదుగా, రెండో బహుమతి ఆర్కే బుల్స్ వేటపాలెం రూ.40 వేలు పంట వంశీదరెడ్డి, కాశీరెడ్డి రాంపుల్లారెడ్డి చేతుల మీదుగా, మూడో బహుమతి కొందిపాడు సిఎస్ఆర్‌బుల్స్ ఎడ్ల జతకు రూ.30 వేలను పంట రామచంద్రారెడ్డి, పంట



దిలీప్‌కుమార్‌రెడ్డి ల చేతుల మీదుగా, నాలుగో బహుమతి గోనగండ్ల దొడ్డ హానుమంతు ఎడ్ల జతకు రూ.20 వేలు కురువ శివసాయిరాం(విలేఖరి) చేతుల మీదుగా, ఐదో బహుమతి గుడిపాడు చిన్న కొండారెడ్డి ఎడ్ల జతకు రూ.10 వేలను శ్రీశ్రీ మూల పెద్దమ్మ దేవస్థాన చైర్మన్ దేశం రమణారెడ్డి చేతుల మీదుగా, ఆరో బహుమతి ప్రొద్దుటూరు వెంకటసాయి భవితారెడ్డి ఎడ్ల జతకు రూ.5 వేలు బిడుదూరి నాగేశ్వరరెడ్డి గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, పంట రా4మచంద్రా4రెడ్డి, పంట వంశీధర్‌రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, పాణ్యం సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేఉల ఎస్సై సీసీ నాగార్జునరెడ్డి, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా భక్తిశ్రద్దలతో.. రంజాన్ వేడుకలు

**: ఆలింగనము చేసుకున్న పిరోజ్,భూమాలు**



**నంద్యాల, మార్చి21, ప్రభాతవార్తప్రతినిధి:** రంజాన్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. ముస్లీం సోదరులు 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష అనంతరము శనివారము ఉదయం



10గంటలకు దీక్ష విరమించారు. అనంతరము జిల్లా వ్యాప్తంగా అయా ఈదుగాల్లో ఎంతో భక్తి శ్రద్దలతో ప్రార్థనలో పాల్గొని అనంతరము ఒకరి నొకరు అలింగనము చేసుకుని ఈద్‌ముబారక్ అంటు అలింగనము చేసుకున్నారు. అందులో బాగంగా నంద్యాల పట్టణంలలో ముస్లీం సోదరులు మొత్తం చిన్న పెద్ద, వృద్దులు అనే తేడా లేకుండా ప్రార్థనలో పాల్గొని భక్తి శ్రద్దలతో అల్లాను ప్రార్థించారు ఇందులో జిల్లా ముస్లీం మతగురువు ఎంతో భక్తిలో మోక్ష మార్గం ఎలా అనే విషయాలపై సందేషము ఇచ్చారు. ఈ ప్రార్థనలో నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టి ప్రదానకార్యదర్శి యన్‌యండి పిరోజ్‌తో పాటు మాజీ యంయల్‌ఎ భూమాబ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు అనంతరము పిరోజ్,భూమాలు ఈద్‌ముబారక్ అంటు అలింగనము చేసుకున్నారు.

## వడదెబ్బతో వ్యవసాయ కూలీమృతి

**: పొలం పనులు చేస్తుండగా మృత్యువాత**
**: ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు**



**మంత్రాలయం, మార్చి 21,ప్రభాతవార్త :** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామంలో వడదెబ్బతో ఓ వ్యవసాయ కూలీ శనివారం మృతి చెందాడు. వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ బొడ్డన్న (50) తనకున్న పొలంలో మొక్కజొన్న పంటను సాగుచేశాడు. పంట చేతికి రావడంతో మొక్కజొన్న కంకులను తీయడానికి పొలానికి వెళ్ళాడు. అయితే ఎండవేడిమి తాళలేక ఒక్కసారిగా పొలంలోనే కుప్పకూలి కింద పడిపోయాడు.కూలీలు గమనించి వైద్యం నిమిత్తం ఇంటికి పంపారు. అయితే ఇంటికి వచ్చిన వెంటనే రైతు ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన రైతుకు భార్య యశోదమ్మ ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న.. టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, మార్చి 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీలకు సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్దలతో జరుపుకున్న రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ, అన్ని కులాలు, అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా కలిసి జీవించాలన్నారు. ఇటీవల సిఎం చంద్రబాబు మోజం ల సంక్షేమానికి రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా మూల పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం



**గడివేముల,మార్చి 21,ప్రబాతవార్త:** మండల కేంద్రమైన గడివేములలో శనివారం జాతర సంధర్బంగా మూలపెద్దమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామంలో ఎటు చూసిన డప్పుల మోతలే వినిపించాయి. ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు అధజక సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం రాత్రి నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, పూలదండలు, నైవేద్యం, బోణాలువెంట తీసుకొని ధప్పుల వాయిద్యాల నడుమ భక్తిశ్రద్దలతో మూల పెద్దమ్మ ఆలయం చేరుకొని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి,ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఈవో టి.హానుమంతరావు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. జాతర నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పాణ్యం సి.ఐ.కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్.ఐ. సీసీ నాగార్జునరెడ్డి, పాణ్యం ఎస్సై నరేంద్ర, పోలీసులు భంధోబస్తు నిర్వహించారు.

## అప్కోలో విలీనాన్ని తక్షణమే విరమించుకోవాలి..!



**ఎమ్మిగనూరు మార్చి 21 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం (వైడబ్ల్యూసిఎస్) ను అప్కోలో విలీనాన్ని కూటమి ప్రభుత్వము తక్షణమే విరమించు కోవాలి అని మాచాని సోమప్ప విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియ జేసినవైయస్సార్సీపి జిల్లా చేనేత హస్తకళ విభాగపు అధ్యక్షులు చేనేత మల్లి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు అంటే చేనేతపురి చేనేతపురి అంటే ఎమ్మిగనూరు అనే ఘనత తెచ్చిన వ్యక్తి స్వర్గీయ పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను దేశ విదేశాలకు ఎగుమతి చేసి ఎమ్మిగనూరు: హ్యాండ్ లూమ్ ను ఒక జిల్లా ఒక ఉత్పత్తి లో బాగంగా ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలను కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు ప్రాదాన్యత పొందింది. అలాంటి ఈ ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం ను ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి కుట్రపన్ని, అవినీతి, నష్టాలలో ఉన్నటువంటి అప్కోలో విలీనం చేసి చేనేత కార్మికుల పొట్టకొట్టి వారిని వీధిపాలు చేయాలని చూస్తున్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలి లేని పక్షములో వైసిపి మాజీ ఎంపీ చేనేత అడపడుచు బుట్టా రేణుకమ్మ లేదు ఆధ్వర్యములో చేనేత కార్మికు మరియు ప్రజా సంఘాల నాయకులతో కలసి పోరాటము చేస్తామని ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా.. ఇల్లూరు లక్ష్మయ్య ఎన్నిక

**కర్నూలు సీటీ మార్చి 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కర్నూల్ నగరానికి చెందిన ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ 2026 2028 సంవత్సరానికి గాను పదవిని రాయలసీమ జోన్ కు కేటాయించారు. ఇందులో భాగంగా కర్నూల్ నగరంలో ఉన్న ఆర్యవైశ్య మహాసభ రీజినల్ కార్యాలయమైన వాసవి ఆర్యవైశ్య హాస్టల్ నందు ఎన్నికల ప్రక్రియను నిన్న ఉదయం ప్రారంభించారు. ఈ ఎన్నికలకు అధికారిగా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు వ్యవహరించారు. నామినేషన్ల కార్యక్రమంలో కర్నూలు నుండి ఇల్లూరు లక్ష్మయ్య, అనంతపురం జిల్లా నుండి ముడియం రమణ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ముడియం రమణ నామినేషన్ బలపరిచిన వ్యక్తికి మహాసభలో సభ్యత్వం లేకపోవడం వల్ల టెక్నికల్ గా అతని నామినేషన్ను తిరస్కరణకు గురైనట్టు ఈరోజు స్కూటీని అనంతరం ఎన్నికల అధికారి పెనుగొండ సుబ్బరాయుడు తెలిపారు. దీంతో మిగిలిన ఏకైక అభ్యర్థి ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఆయన ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఇల్లూరు లక్ష్మయ్యకు డిక్లరేషన్ ఫామ్ ను అందజేశారు. ఈ



సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఇల్లూరు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. ఆర్యవైశ్యుల పెద్దాయనగా గుర్తింపు పొందిన కొణిజేటి రోశయ్య అలంకరించినటువంటి స్థానానికి తాను ఎన్నిక కావడం మర్చిపోలేని అనుభూతి అన్నారు. పెద్దలు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని లక్ష్మయ్య తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత మహాసభలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని వాటిని సరిదిద్ది, విజయవాడలో కార్యాలయం ఏర్పాటుకు నడుం బిగిస్తామని తెలిపారు. అలాగే పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గారి సహకారంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలలో ఆర్యవైశ్యుల యువతకు అవకాశాలు లభించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన అందరికీ ఇల్లూరు లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశి అన్నపూర్ణ సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ముడియం రమణ, పోతుల సురేష్, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఇల్లూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి బీజేపీలో.. 30 కుటుంబాలు చేరికలు.

**ఆదోని మార్చి 21 ప్రభాతవార్త :** మండల పరిధి లోని గనేకల్ గ్రామం నుండి భారతీయ జనతా పార్టీలోకి భారీ ఎత్తున ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో శనివారం చేరారు. వైసీపీ నుండి బీజేపీ లో చేరిన వారిలో ముఖ్యంగా లక్ష్మారెడ్డి , హనుమయ్య విశ్వనాథ రెడ్డి ,ఎం బంగారయ్య ,సాయిబాబా నరసయ్య, తిమ్మప్ప నారాయణ ,లక్ష్మయ్య, నాలుగవ వార్డు మెంబర్ సూరి ,తిక్కయ్య ,ఎం లక్ష్మయ్య గా, అంజి , దాసరి ఓబులేష్ గ్రామ బీజేపీ నాయకులు పెద్ద కొండయ్య, చిన్న కొండయ్య ఆద్వర్యం లో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదోని నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి నచ్చి బీజేపీ లో చేరుతున్నట్టు వెల్లడించారు.



కార్యక్రమం లో పాల్గొన జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్,అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్,నాయకులు కిరణ్,శివ,అంజాయ్,కాశీ,నాగరాజు ,భీమేష్ తదితరులు

# ఎమ్మిగనూరులో.. ఘనంగా రంజాన్ వేడుకలు



**– ఈద్గాలో వేలాది మంది భక్తులతో ఈద్ నమాజ్**
**– నేతల శుభాకాంక్షల వెల్లువ**

**ఎమ్మిగనూరు టౌన్,మార్చి 21,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం వేళల నుంచే ఈద్గాహ్‌కు చేరుకుని ప్రత్యేక ఈద్ నమాజ్‌లో పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు ఈద్గా,మసీదులకు చేరి ప్రార్థనలు చేయడం ద్వారా పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. నమాజ్ అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. చిన్నారులు, యువత కొత్త దుస్తులతో ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని మసీదులు, వీధులు పండుగ సందడితో నిండిపోయాయి.పండుగ సందర్భంగా పేదలకు దానాలు, జకాత్ పంపిణీ చేయడం విశేషంగా జరిగింది. అనేక ప్రాంతాల్లో సామూహిక విందులు ఏర్పాటు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.మొత్తం మీద ఎమ్మిగనూరు పట్టణంలో రంజాన్ పండుగ శాంతి, ప్రేమ, సౌహార్దానికి ప్రతీకగా ఘనంగా జరిగింది. రంజాన్ సందర్భంగా నేతల సందడి.. ముస్లిములతో ఆత్మీయ కలయిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఈద్గాహ్‌కు విచ్చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



సోదరభావం, ఐక్యతకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. అందరూ శాంతి, సౌహార్దంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రములో టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మాజీ కుర్ణి కార్పొరేషన్ చైర్మన్ రుద్రగౌడ్, కాంగ్రెస్ ఇంచార్జ్ ఖాసీం, బుట్టా ఫౌండేషన్ అధినేత నీలకంఠప్ప తదితర నాయకులు ఈద్గాహ్‌కు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.7.19 కోట్లు





**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి21,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు శనివారంనాడు జరిగాయి.ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.7,19,58,064/- ల నగదు రాబడిగా లబించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 30 రోజుల్లో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 122 గ్రాముల 200 మిల్లిమిల్లిగ్రాముల బంగారు,6 కేజీల 550గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా విధంగా 624-యుఎస్‌ఏ డాలర్లు,210-యు.ఎ.ఇ దిర్హమ్స్ ,06-సౌదీరియాల్స్ ,10-సింగపూర్ డాలర్లు,20-ఇంగ్లాండు పౌండ్స్ ,14-మలేషియా రింగిట్స్ ,25-ఆస్ట్రేలియా డాలర్లు, 70-యురోలు, 01-కువైట్ దినార్,60-కెనాడా డాలర్లు,-20 -న్యూజిల్యాండ్ డాలర్లు మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండిల లెకి ్కంపులో ఈఓ ఎం.శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు,పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా.. రవికుమార్

**నంద్యాల, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధిః** వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా అడ్వకేట్ బొల్లెద్దుల రవికుమార్‌ను ఎంపిక చేసినట్లు పార్టీ అదిష్టానం అధికారికంగా ప్రకటించింది. జిల్లాలో బలమైన కాపు సామాజికవర్గానికి చెందిన నేత సీనియర్ అడ్వకేట్ మాజీ గవర్నమెంటు ప్లీడర్ అయిన బొల్లెద్దుల రవికుమార్‌ను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి మా గురువు పెద్దాయన మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పా



రవిచంద్రకిశోర్‌రెడ్డికి అలాగే వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసమస్యలపై సుదీర్ఘ అనుభవం కలిగిన రవికుమార్ నియామకం ద్వారా నంద్యాల జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ప్రచార కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై పార్టీ విధానాలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం తన ముఖ్యబాధ్యతలుగా భావిస్తున్నట్లు రవికుమార్ పేర్కొనా న్నరు. రంజాన్ పండుగ వేళ రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీ సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**ప్యాపిలి మార్చి21 ప్రభాతవార్త:** మండలంలోని ఊటకొండ గ్రామంలోని చెరువులో ఈతకు వెళ్లి గోపాలనగరం గ్రామానికి చెందిన చాకలి ఎర్రగొండ వెంకట కృష్ణ(32) అనే వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని పేర్కొన్నారు. పిల్లలు ఉష,సుజాతలతో కలిసి ఈతకు వెళ్లారని వివరించారు. ముగ్గురు కలిసి ఈత కొడుతుండగా వెంకటకృష్ణ కొంచెం దూరం వెళ్లి అక్కడి నుండి తిరిగి రాలేక మునిగి మునిగిపోవడంతో పిల్లలు ఇంటికి వచ్చి సమాచారాన్ని తల్లికి అందించారు. దీనితో అతను ఆచూకీ కోసం వెతికిన ప్రయోజనం కనిపించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం వెంకటకృష్ణ మృతదేహం నీటిపై తేలడంతో పోస్ట్ మార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మృతుని కుటుంబానికి పది వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## బారీ బందోబస్తు మద్య భక్తిశ్రద్దలతో రంజన్‌వేడుకలు



**నంద్యాల ,మార్చి 21,ప్రభాతవార్తప్రతినిధి :** రంజాన్ వేడుకలకు జిల్లాపోలీసు యంత్రాంగము బారీ బందోబస్తు ఏర్పాటు చేయడము ప్రశాంతముగా భక్తిశ్రద్దలతో వేడుకలు నిర్వహించారు. ఇటీవల కొన్ని రోజులు నుండి యుద్ధం జరుగుతుండముతో జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ ముందుజాగ్రత్త చర్యగా ఈదుగా ల వద్ద బారీ బవదోబస్తు ఏర్పాటు చేశారు. ఎదూన అనుకోని సంఘటన జరిగే పరిస్తితులు చెయ్యి దాటి పోతాయోమనే మందస్తు చర్యలో బాగంగా ఈ బందోబస్తు నిర్వహించారు.

## సీమ పౌరుషానికి ప్రతీక ఎడ్ల పోటీలు

**: సాంబవరములో అంకాలమ్మ జాతరలో భూమా**



**నంద్యాల, మార్చి 21,ప్రభాతవార్తప్రతినిధి :** రాయలసీమపౌరుషానికి ఎడ్ల పోటీలు ప్రతీకక నిలుస్తాయని నంద్యాల మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు.నంద్యాల నియోజక వర్గంలోని సాంబవరము జరుగుతున్న అంకాలమ జాతరలో మాజీ యంయల్ఎ భూమాబ్రహ్మానందరెడ్డి పాల్గొని అంకాలమ్మకు పూజలు చేశారు. ముందుగా అయన గ్రామానికి చేరుకోగనే మేళతాళాలతో బారీ బానా సంచాణలతో స్వాగతము పలికారు అనంతరము గుడిలో పూజలు చేశారు అటు తర్వాత వృషభరాజుల పోటీలను అయన ప్రారంబించారు

## గ్యాస్ అక్రమ వినియోగంపై విజిలెన్స్ దాడులు

**–6 సిలిండర్లు స్వాధీనం**
**– కేసు నమోదు**

**బేతంచెర్ల, మార్చి 21, ప్రభాతవార్తః** ఇరాన్, ఇ జ్రాయేల్ యుద్ధం కారణంగా ఏర్పడుతున్న వంటగ్యాస్ కొరతను నివారించేందుకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్న హోటల్స్, చికెన్ సెంటర్లు ఇతర వాణిజ్య దుకాణాలపై శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. పట్టణంలోని రిజిష్టర్ అఫీసు సమీపంలో బెల్లం టీ స్టాల్‌లో, లక్ష్మీ ప్రసన్న టీఫిన్ సెంటర్, ఆరోమా టీ స్టాల్, అల్లి చికెన్ సెంటర్ , స్వాతి టిఫిన్ సెంటర్, సాయి వెంకటేశ్వర టిఫిన్‌సెంటర్ల నందు వినియోగిస్తున్న గృహా వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదుచేసినట్లు విజిలెన్స్ అధికారి ఏవో విశ్వనాథ్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను తమకు అప్పగించడం జరిగిందని వాటిపై ఉన్నతాధికారుల అదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహాశీల్దార్ నాగమణి తెలిపారు. ప్రజలు అక్రమంగా వాణిజ్య అవసరాలకు గృహా వినియోగ వంటగ్యాస్ సిలిండర్లను వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

